

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 189 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 09, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# అవినీతి భూతాన్ని.. అంతరిద్దాం!




- దేశానికి పట్టిన దరిద్రమే అవినీతి
- ప్రజల సొమ్మును నిర్ధాక్షణ్యంగా దోచుకుంటున్న అవినీతిపరులు
- అవినీతిపరుల ఆగడాలకు హద్దులు లేకుండా పోతున్నాయి
- అవినీతి సామ్రాజ్య ప్రభుద్దులు ప్రభుత్వ కార్యాలను పాలిస్తున్నారు
- అవినీతి డబ్బుతో బంగారు సొమ్ముకు భలే గిరాకీ లభిస్తుంది
- ప్రభుత్వ కార్యాలయాలు అవినీతి కేంద్రాలుగా మారిపోతున్నాయి
- అవినీతిపరుల జాబితాపై ప్రభుత్వాలకు మేల్కొలుపు లేదు
- అవినీతిపరులను వెంటాడకపోతే ప్రభుత్వాల కాలం చెల్లుబాటే
- తినడానికి తిండి లేనోడు కూడా ఉద్యోగంలో చేరాక అస్తులే ఆస్తులు కూడపెడుతున్నాడు
- ఎవ్వని సంపాదన వానిది అడిగే నాథుడు లేడు బెదిరించే మనుషులేడు
- డాక్టర్ బరిగెల శివ






డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

దేశాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి భూతాన్ని బొంద పెట్టాలని డాక్టర్ బరిగెల శివ సందేశించారు. ఏ ప్రభుత్వ ఉద్యోగులైనా ఉద్యోగంలో చేరకముందు ఎలాంటి ఆడంబరాలు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకుండా సామాన్యమైన జీవితాలను అనుభవించే వారని అలా కాకుండా ఉద్యోగంలో చేరిపోయాక అవినీతి సామ్రాజ్య పరులై ప్రభుత్వ కార్యాలయాలను దోచుకునుడుకు మరిగి స్థాయికి మించిన ఆస్తులు సంపాదిస్తూనే ఉన్నారని తీవ్రంగా హెచ్చరించారు.ప్రభుత్వ ఉద్యోగులు అన్నాక నెలవారిగా ప్రభుత్వం వాళ్లకు కావాల్సిన జీతాలతో పాటు అన్ని విదాల సౌకర్యాలను కల్పిస్తూ అన్నిటికన్నా ప్రభుత్వ అధికారిక హోదా ఇస్తునప్పటికిని అలాంటి హోదాలను ప్రభుత్వం చెల్లిస్తున్న జీతాలను సరిపెట్టుకోకుండా అవినీతి మార్గాలను పెంచుకొని అవినీతికి పాల్పడుతూ వ్యక్తిగత జీవితాలను దుబారాగా మార్చుకుంటున్నారని విమర్శించారు.ఏ ప్రభుత్వ కార్యాలయంలో చూసిన ఫైల్ కదలాలంటే డబ్బులు చెల్లించాల్సిందే నంటు కొన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనైతే అవినీతి డబ్బుల కోసం హుకుం జారీ చేస్తున్నట్లుగా డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారని హెచ్చరించారు.ప్రభుత్వ ఉద్యోగులమనే, ప్రభుత్వ అధికారులమనే సంగతులను పూర్తిగా మర్చిపోతూ ప్రభుత్వం చెల్లిస్తున్న జీతాలతో సరిపెట్టుకోకుండా ఆదాయానికి మించిన ఆస్తులను లెక్కలేనంతగా సంపాదించుకుంటూ అవినీతి భూతాల్లా తయారవుతున్నారని నిలదీశారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో కేడర్ అధికారుల ఆస్తుల చిట్టాలను పసిగట్టాల్సిన ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యో గులకు,అధికారులకు అవినీతి చేసుకోవడానికి

- మిగతా 2లో..

# వైద్య సేవలు మెరుగుపరచండి

ప్రభుత్వ వైద్య సేవలు పెంపొందించండి
ఆనారోగ్యాల బారిన పడి అల్లాడిపోతున్న ప్రజలను ఆదుకోండి
రాజ్యాంగ విలువలు కాపాడాలని మంత్రికి విజ్ఞప్తి చేసిన డాక్టర్ బరిగెల శివ
బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన డాక్టర్ బరిగెల శివ
గ్రామస్థాయి వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరినారు
సీజనల్ వ్యాధుల్లో ప్రజలను ఆదుకోండి

2



# ప్రియుడి కోసం కన్నకూతురినే హత్య చేసిన తల్లి..!

బెంగళూరులో సంచలనం.. ఆరేళ్ల చిన్నారిని చంపి ప్రమాద మరణంగా చిత్రీకరించే ప్రయత్నం..
ప్రియుడు అరెస్ట్, తల్లి పరారీ..!



3

# అంబేద్కర్ ఆశయాలకు జ్ఞానసౌధాలు

తెలంగాణలో విద్యా విప్లవానికి శ్రీకారం

2

# అంబేద్కర్ ఆశయాలకు జ్ఞానసౌధాలు..

తెలంగాణలో విద్యా విప్లవానికి శ్రీకారం



2



# తెలంగాణ కేబినెట్‌లో భారీ మార్పులా..?

రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. ఈ నెలాఖరులో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణతో పాటు శాఖల పునర్విభజన, కీలక పదవుల్లో మార్పులు ఉండొచ్చనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో రాష్ట్రానికి చెందిన ఓ కీలక నేత వరుస సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బాధ్యతల్లో మార్పులు ఉండొచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. భట్టి విక్రమార్కను కాంగ్రెస్ అత్యున్నత నిర్ణయాత్మక వేదిక అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోకి తీసుకురావాలని పార్టీ అధిష్టానం ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ప్రస్తుతం ఆయన వద్ద ఉన్న ఆర్థిక శాఖను మంత్రి శ్రీధర్‌బాబుకు అప్పగించే అవకాశముందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. మరోవైపు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వద్ద ఉన్న రెవెన్యూ శాఖను కూడా పునర్విభజనలో భాగంగా మార్చే అవకాశం ఉందని సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తవారికి అవకాశం కల్పించడం, ప్రాంతీయ మరియు సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా ఈ మార్పులు ఉండొచ్చని భావిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# వైద్య సేవలు మెరుగుపరచండి

**ప్రభుత్వ వైద్య సేవలు పెంపొందించండి**
**అనారోగ్యాల బారిన పడి అల్లాడిపోతున్న ప్రజలను ఆదుకోండి**
**రాజ్యాంగ విలువలు కాపాడాలని మంత్రికి విజ్ఞప్తి చేసిన డాక్టర్ బరిగెల శివ**
**బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన డాక్టర్ బరిగెల శివ**
**గ్రామస్థాయి వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరినారు**
**సీజనల్ వ్యాధుల్లో ప్రజలను ఆదుకోండి**



**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

పేద ప్రజల వైద్య ఆరోగ్య సేవల ప్రదాత ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రజా ఆరోగ్యల పట్ల సుసంపన్నమైన మనస్తత్వం కలిగిన వారని డాక్టర్ బరిగెల శివ కొనియాడారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతూ జై భీమ్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ సోమవారం బాబాసాహెబ్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహా ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ మంత్రికి భారీ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో ఆరోగ్య రంగ అభివృద్ధి, సామాజిక న్యాయం, దళిత-బహుజన వర్గాల సంక్షేమం, యువతకు అవకాశాల కల్పన, రాజ్యాంగ స్ఫూర్తి పరిరక్షణ వంటి పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, అణగారిన వర్గాల గొంతుకగా నిలబడడంలో జై భీమ్ టీవీ చేస్తున్న కృషిని మంత్రి అభినందించినట్లు సమాచారమిచ్చారు. సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు, రాజ్యాంగ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా వేదికలు కీలక పాత్ర పోషించాలని మంత్రి అభినందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఎస్ఎస్. రాజు,టాటా లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం ఆత్మీయ వాతావరణంలో సాగింది. సామాజిక మార్పు కోసం తన కలం, గళం, మీడియా వేదికను అంకితం చేసిన డాక్టర్ బరిగెల శివ, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందుతున్నారు. జై భీమ్ టీవీ ద్వారా సామాజిక చైతన్యం,హక్కుల సాధన, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషి పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. "సమాజ మార్పు కోసం ఆలోచనతో ముందుకు సాగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది"అనే సందేశంతో డాక్టర్ బరిగెల శివ తన సామాజిక ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.

# మాదిగ హక్కుల దండోరా వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఇసురం నరేష్ నియామకం



**హనుమకొండ, జూన్ 07 / జై భీమ్ న్యూస్ :**

మాదిగ సమాజ హక్కుల సాధన, సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నిరంతరం పోరాటం చేస్తున్న మాదిగ హక్కుల దండోరా సంస్థను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఇసురం నరేష్‌ను నియమించినట్లు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు. హనుమకొండ చౌరస్తా, కాకాజీ కాలనీలోని రామకృష్ణ హాస్పిటల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారు కొమ్ముల బాబు (గెజిటెడ్ హెడ్‌మాస్టర్, రిటైర్డ్) సమక్షంలో నూతన ఇన్‌చార్జికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, మాదిగ సమాజ అభ్యున్నతి కోసం యువత ముందుకు వచ్చి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి అట్టడుగు వర్గానికి అందే వరకు మాదిగ హక్కుల దండోరా తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్య సలహాదారు కొమ్ముల బాబు మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేదలు, యువత, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నూతన ఇన్‌చార్జికి సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇసురం నరేష్ మాట్లాడుతూ, వర్ధన్నపేట నియోజకవర్గంలోని గ్రామాలు, మండలాల్లో సంస్థను మరింత విస్తరించి మాదిగ సమాజ హక్కుల కోసం సమర్థవంతంగా పనిచేస్తానని తెలిపారు. ఈ నియామకం ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గంలో మాదిగ హక్కుల దండోరా కార్యకలాపాలు మరింత విస్తృతమై, ఉద్యమానికి కొత్త ఉత్సాహం లభిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు పాల్గొన్నారు.

# అవినీతి భూతాన్ని అంతరిద్దాం

మొదటి పేజీ తరువాయి

హక్కులు కల్పిస్తున్నట్లుగా మినహాయింపులు ఇస్తున్నట్లుగా భావిస్తున్న వాళ్లంతా అధికార స్థాయికి మించిన ఆస్తులు సంపాదించుకోవడం కోసమే పోటీపడి అవినీతి సొమ్మును సంపాదిస్తున్నారని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారిక ప్రయోజనాలు ప్రజల కొరకు మేలు చేయబడాలి గాని ప్రభుత్వ కార్యాలయాలను ఆశ్రయిస్తూ సమస్యల పరిష్కారం మార్గం కోసం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల అంచున నిలుచుండి పైరవీలు చేసే దళారి గాల్లు ఒకవైపు ప్రజలను పీక్క తింటుండగా,పని సామర్థ్యాన్ని బట్టి ప్రజల దగ్గర నుండి డబ్బులను వసూలు చేయడానికి లంచాల రూపంలో లబ్ధి పొందడానికి ప్రతి అధికారి ప్రైవేటు వ్యక్తులను పెట్టుకొని ప్రభుత్వ కార్యాలయాలకు సరిసమానంగా ప్రైవేట్ కార్యాలయం నడిపిస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో జరగాల్సిన పనులను ప్రైవేటు కార్యాలయాల్లో సమస్యల పరిష్కారం మార్గాలను సిద్ధపరుస్తూ సంతకాలు మాత్రమే ప్రభుత్వ కార్యాలయాల్లో పెడుతున్నట్లుగా లక్షల కొద్ది సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తునేవున్నాయన్నారు.

**అవినీతి కొనసాగుతున్నది ఎలా..**

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అధికారి గొప్పతనాన్ని బట్టి ప్రజలు అంచనాలు వేసుకుంటున్నారని అధికారి స్వభావాన్ని బట్టి ప్రజలకు మేలు చేకూర్చబడుతుందా లేదా అనేది స్వతహాగా ప్రజలే నిర్ధారించుకుంటున్నారని తెలియజేశారు.తెలుగు రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వ కార్యాలయంలో చూసిన నీతిమంతుల జాబితా కన్నా అవినీతిమంతుల జాబితాలే పూర్తిస్థాయిలో ఉన్నాయని వాళ్ల నుండి ప్రజలకు మేలు చేయబడాలంటే అధిక మొత్తంలో డబ్బులను వసూళ్లకు పాల్పడుతున్నారని ప్రత్యక్ష హెచ్చరికలు చేశారు.ప్రభుత్వ అధికారుల కింద పనిచేసే ప్రైవేట్ వ్యక్తులు అధికారులతో పనులు చేయిస్తామంటూ అధికారుల పేర్లు చెప్పి దళారి పైరవీలు ఆడుతూ డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారని ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరీక్షించిన అంచనాలకు మించి అవినీతి జరుగుతుందని వాటన్నిటిని ప్రేరేపిస్తున్నది అధికార కుర్చీలో కూర్చుంటున్న ప్రభుత్వ అధికారులేనని గుర్తు చేశారు.ఎన్నిసార్లు ప్రస్తావించిన ఉద్యోగ బదిలీల కోసం రాజకీయ నాయకులకు డబ్బులు చెల్లిస్తున్నామంటూ వాటిని ఎలా సంపాదించుకోవాలో అర్థం కాక అధికార పదవులలో కొనసాగడం కష్టతరమైన పరిస్థితిలలో అవినీతికి పాల్పడాల్సి వస్తుందంటూ ప్రభుత్వ ఉద్యోగులు బయట సన్నిహితుల దగ్గర ప్రస్తావిస్తున్నట్లు అనేక చోట్ల సోషల్ మీడియాలో గుట్టు చప్పుడు కానటువంటి రహస్య సమాచారాలన్ని వెలుగులోనికి వస్తున్నప్పటికిని అధికారుల తీరు మాత్రం మారడం లేదన్నారు చిన్న స్థాయి ఉద్యోగులను మొదలుకొని ఉన్నత స్థాయి అధికారి వరకు ప్రభుత్వ జీతం కన్నా పరాయి సొమ్ము పై ఆధారపడడానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నారని కేవలం అలాంటి వాటి కోసమే అధికార కుర్చీలను వాడుకుంటున్నట్లుగా కనిపిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర సచివాలయ కార్యాలయం నుండి ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి మహా ఎక్కువ అనుకుంటే రెండేసి మూడేసి చొప్పున వివరణతో కూడిన సమాచారాన్ని ప్రభుత్వాలు అడుగుతూ ఉంటాయని వాటన్నిటిని రెప్పపాటులో చేసే ప్రభుత్వ అధికారులు మిగతా సమయం అంతా కాలయాపన చేస్తూ సంపాదన కోసం మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను వాడుకుంటున్నారని గుర్తు చేశారు.చాలామంది ఉన్నతాధికారులు వాళ్ల వాళ్ల హోదాలకు సరితూగరని తెలిసినప్పటికీ ప్రభుత్వ అధికారిగా వాళ్లకు దక్కిన అవకాశాలను ఎక్కువ శాతం సద్వినియోగం చేసుకోవాలనే కృతనిశ్చయంతో ఉంటున్నారని తెలిపారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వానికి చెందిన రహస్య సమాచారం అంతా ప్రభుత్వ అధికారి ప్రైవేట్ గా కొనసాగిస్తున్న ప్రైవేట్ కార్యాలయాల్లో ఉంటుండడం అది కూడా ఇంచుమించు ప్రభుత్వ అధికార హోదా లాగా కొనసాగుతుండడం అవినీతి సామ్రాజ్యాన్ని పెంచిపోషిస్తుందన్నారు.ప్రభుత్వ కార్యాలయాలు ఈ విధంగా తయారు కావడానికి ప్రధాన కారకులు రాజకీయ నాయకులేనని రాజకీయ నాయకుల కబంధ హస్తాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ అధికారులు నాయకుల మెప్పుకోసం చేసే ప్రతి పైరవీలలో ప్రతీది మోసపూరితమే నంటూ నిలదీశారు.రాజకీయ పదవులు లభించగానే ప్రభుత్వ కార్యాలయాలను భ్రష్టు పట్టించే విధంగా సామాన్య భూములను మొదలుకొని వెలకట్టలేనంత ఆస్తులను సంపాదించుకుంటూ వాళ్లు సంపాదించిన భూములను లెక్కలేసుకుంటూ ఇతరులకు అమ్ముకుంటూ లెక్కలేనంత సొమ్ము సంపాదించుకొని బ్యాంకులలో బినామి దారుల పేర్లపై వేసుకుంటూ అక్రమాస్తుల జాబితాలో అవినీతిపరుల జాబితాలో చేరిపోతున్నారన్నారని విమర్శించారు.అవినీతి ఆస్తులను ఎంత సునాయాసంగా సంపాదించుకోవాలో,అవినీతి సంపాదన కోసం భూములను ఎంత సునాయాసంగా కబ్జాలు పెట్టాలో రాజకీయ నాయకులకు ప్రభుత్వ అధికారులకు తెలిసినంత సునాయాసమైన పద్ధతులు మరెవ్వరికి తెలియదన్నారు. అవినీతి సంపాదన కోసం ప్రయాస పడుతున్న అధికారులందరూ అధికార పదవులు ముగియగానే తీవ్రమైన విమర్శలు ఎదుర్కొంటూ వాళ్ళు అధికార పదవులు ఉన్నప్పుడు కొనసాగించిన అక్రమాలు అవినీతి రికార్డులన్నీ ఒక్కసారిగా బయటపడుతున్న సందర్భాల్లో సమాజాన్ని కుదిపేస్తున్నాయన్నారు.ఆస్తులు సంపాదించుకుంటున్న రాజకీయ నాయకులేమో ఆనందంగా ఉంటుండగా నాయకుల ఆస్తుల సంపాదనకు సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులు అపనిందలపాలవ్వడమే కాకుండా వాళ్లు కూడా అదే మార్గంలో అవినీతిని సొమ్మును సంపాదించుకొని ఆస్తుల సంపాదనకు సన్నిహితులుగా మారిపోతున్నారని విమర్శించారు.పలానా ప్రభుత్వ శాఖ అనేది ఏమీ లేకుండా ప్రతి ప్రభుత్వ శాఖను కుదిపేసే రీతిలో అవినీతి కొనసాగుతుందంటే రాజకీయ ప్రభావం అవినీతిని ఎంతలా పెంచి పోషిస్తుందో ప్రజలందరూ అట్టే పసిగడుతున్నారన్నారు.ప్రజా ప్రతినిధుల సమయం లేకుండా ఏ ప్రభుత్వ అధికారి గాని ప్రభుత్వ కార్యాలయాలకు బదిలీలు కారనేది వాస్తవమైనప్పటికిని అవినీతి అధికారులను మోసపూరిత అధికారులను సాంకేతిక పరంగాఅవినీతి సంపాదనకు దొరకకుండా అవినీతికి పాల్పడే అధికారులను మొదటి వరుసలో బదిలీలు పెట్టుకుంటూ ప్రభుత్వ కార్యాలయాలకు తెప్పించుకుంటున్న రాజకీయ నాయకులు కేవలం పైస సంపాదనకు మాత్రమే ప్రాధాన్యతనిస్తూ ఉద్యోగుల బదిలీలలో ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను చేరవేస్తూ అవినీతి సామ్రాజ్యానికి సన్నిహితులుగా మారిపోతున్నారని తీవ్రంగా విమర్శించారు.నాయకులన్నాక ప్రజలకు మేలు చేకూర్చబడే అధికారులను తెప్పించుకొని ప్రజాప్రయోజనార్థం పనిచేయించుకోవాల్సింది పోయి ఐదు సంవత్సరాల అధికారంలో పక్క పార్టీవాడు ఎంత దోచుకున్నాడు మనమెంత దోచుకోవాలని లెక్కలు వేసుకుంటూ సొంత శాఖలకు సొంత నియోజకవర్గాలకు సొంత ప్రభుత్వ కార్యాలయాలకు ప్రాతినిధ్యం వహిస్తూ వాటన్నిటిని గుప్పిట్లో పెట్టుకొని శాసించడమే కాకుండా అంతుచిక్కని అవినీతికి ఆయువు పోస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల తీరు ప్రభుత్వాలను తీవ్రంగా విమర్శల పాలు చేస్తుందని అన్ని రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నడుస్తుండగా ప్రభుత్వాలు ప్రజల బాగోగులు చూడకుండా ప్రతి సంవత్సరం చివరి మాసాలలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రభుత్వ అధికారుల పనితీరులకు గాను ఎక్కువ శాతం అవినీతికి పాల్పడుతూ అక్రమాలకు పాల్పడుతూ అడ్డగోలు ఆస్తుల సంపాదించుకుంటున్న వ్యక్తులను ప్రభుత్వ అధికారులను,మెప్పించుకునే విధంగా గౌరవ పురస్కారాలను అందిస్తున్నారని అలాంటిది జరగడానికి రాజకీయ నాయకుల సిఫారసులే ముఖ్య కారణమన్నారు.మొత్తం మీదుగా అవినీతికి మార్గాలను పెంపొందించుకోవడం కోసం ప్రభుత్వ కార్యాలయాలను అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో అధికారుల ప్రతిభ నింపుతున్నారని ఆరంభం మొదలుకొని అధికార పదవులు పూర్తయ్యే వరకు రాజకీయ నాయకుల అండదండలతో పుష్కలంగా దోచుకుంటున్నారని అలాంటి వాళ్లను గుర్తించడం ప్రభుత్వాల వల్ల కాదు కదా అవినీతి నిరోధక శాఖ అధికారుల వల్ల కూడా కాలేకపోతుందని ఎక్కడ చూసినా సామాన్యులను జూనియర్ అసిస్టెంట్లను కిందిస్థాయి ఉద్యోగులను మాత్రమే అవినీతిపరులుగా పరిగణిస్తున్నారు గాని ప్రధాన శాఖల్లో అధికారులుగా కొనసాగి పెద్దపెద్ద ప్రభుత్వ అధికారులను,ఏ విధంగా ప్రభుత్వ కార్యాలయాలను పూర్తిస్థాయిలో దోచుకున్న అధికారులను మాత్రం ఎవ్వరు పసిగట్టలేకపోతున్నారని నిలదీశారు.

**అవినీతి నిర్మూలన సాధ్యమేనా..!**

దేశంలోని అవినీతిని నిర్మూలించడం సాధ్యపడదని తెలిసినప్పటికిని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని నిర్మూలించడానికి ప్రభుత్వాలే ప్రత్యేక చట్టాలను నిర్మించాలని కోరారు.పదేపదే అవినీతికి పాల్పడి అంతుచిక్కని ఆస్తులు సంపాదించిన ఉన్నత అధికారుల జాబితాలను సిద్ధం చేసి వాళ్ళ ఆస్తుల జప్తుకు పూనుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఇలాగే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రాజకీయ నాయకులు అండదండలతో అవినీతి ఆడంబరాలు కొనసాగించుకుంటూ పోతుంటే అవినీతి నిర్మూలన సాధ్యపడదని గుర్తు చేశారు.ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వ నాయకులకు మధ్య ఉన్న సాయోద్య ప్రజాసేవ అభివృద్ధి వైపు మార్గదర్శకాలను ప్రభావితం చేసే విధంగా ఉంటేనే కాస్తంత అవినీతైన తగ్గుతుందన్నారు.ప్రతి ప్రభుత్వ అధికారి అధికార కార్యక్రమంలో కొనసాగిస్తున్న విధివిధానాలను ప్రజాక్షేత్రంలో పొందుపరచగలిగితే అభివృద్ధికి డొకా ఉండదని అవినీతిని నిర్మూలించడానికి ఆస్కారాలు ఎక్కువగా ఉంటాయని గుర్తు చేశారు.అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు కొనసాగిస్తున్న అధికారిక పనుల వివరాలు రహస్యంగా ఉంచబడటం వల్లనే అవినీతిపరుల రాజ్యం కొనసాగుతూనే ఉందని అవినీతి నిర్మూలనకు అధికారుల పటిష్టతకు అధికార కార్యాలయాల్లో ఉన్నటువంటి ఆధారాలను ప్రజాక్షేత్రంలో పొందుపరచడం ఒక్కటే అవినీతి నిర్మూలనకు ఆద్యం పోస్తునట్లుగా ఉండగలదని గుర్తుచేశారు. వాటితో పాటు ప్రభుత్వ అధికారుల బదిలీలలో రాజకీయ నాయకుల జోక్యం ఉండకుండా ఉన్నది ఉన్నట్లుగా సీనియారిటీల ప్రకారం క్రమశిక్షణ కలిగిన అధికారులకు అధికార పదవులలో అవకాశం కల్పించగలిగితే ప్రభుత్వ కార్యాలయాలన్నీ నిజాయితీపరులైన అధికారులతో నిండిపోయి ప్రజాసేవకు ఊపిరి పోయగలరని అవినీతి మార్గాల అంచులను కూడా తాకే ఆస్కారాలు ఉండవన్నది వాస్తవం అన్నారు.చట్టసభల్లో అవినీతి అధికారుల విషయంలో స్పష్టమైనటువంటి నిర్దేశిత మార్గాలను ఎంచుకొని నిర్దేశిత చట్టాలను ఏర్పరచకపోతే అవినీతి దోపిడి ఆగదని గుర్తు చేశారు.ప్రతి ప్రభుత్వ ఉన్నతాధికారి అవినీతికి పాల్పడాలంటేనే భయపడిపోయే చట్టాలను తీసుకురావాలని అది కేవలం ప్రభుత్వాలు వాళ్లు పాలించే విధానంలో మాత్రమే ఆధారపడి ఉంటుందని తెలిపారు అవినీతి నిర్మూలన సాధ్యమైతేనే ప్రజలకు మేలు జరుగుతుందని అలా కాని పక్షంలో అవినీతి సామ్రాజ్యమే ప్రభుత్వాలను అంతం చేయగలదని ప్రజలు విశ్వసించడంలో జగమెరిగిన సత్యం దాగి ఉందన్నారు.రాష్ట్రాలు అప్పుల పాలు కావడానికి దేశం అప్పులపాలు కావడానికి ముందు వరుసలో నిలుస్తున్నది అవినీతి సామ్రాజ్యం అని అవినీతి సామ్రాజ్యంలో మొట్టమొదటి పాలిభాగస్తులు ప్రభుత్వ ఉన్నతాధికారులేనని ఉన్నత అధికారుల ప్రోత్బలంతో రహస్య సంపాదనకు రారాజులుగా వెలుగొందుతున్నది రాజకీయ నాయకులేనని ఈ విధంగా ప్రస్తావిస్తూ పోతే అవినీతిపై,అవినీతి ఉన్నత అధికారులపై అక్రమ ఆస్తుల చిట్టాలతో కూడిన జాబితాలను వెలుగులోనికి తెచ్చి ప్రజాక్షేత్రంలో వాళ్ల ఆస్తుల వివరాలను పొందుపరిస్తే తప్ప అవినీతి నిర్మూలన సాధ్యం కాదన్నది ప్రభుత్వాలు గుర్తించాలన్నారు.



# అంబేద్కర్ ఆశయాలకు జ్ఞానసౌధాలు..

**తెలంగాణలో విద్యా విప్లవానికి శ్రీకారం**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యా సాధికారత లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేస్తోంది. లోయర్ ట్యాంక్‌బండ్‌లో అత్యాధునిక సౌకర్యాలతో అంబేద్కర్ నాలెడ్జ్ టవర్, నింబోలీఅడ్డాలో బాబు జగ్జీవన్‌రామ్ విద్యార్థి వసతి గృహ నిర్మాణాలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ప్రతిపాదిత నిర్మాణ స్థలాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మరియు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, అంబేద్కర్ నాలెడ్జ్ టవర్ కేవలం ఒక భవనం కాదని, అణగారిన వర్గాల యువత భవిష్యత్తును తీర్చిదిద్దే విజ్ఞాన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. డిజిటల్ లైబ్రరీలు, ఈ-లెర్నింగ్ సెంటర్లు, పరిశోధన విభాగాలు, పోటీ పరీక్షల శిక్షణా కేంద్రాలు, కెరీర్ గైడెన్స్ యూనిట్లతో ఈ టవర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేసి, పేద విద్యార్థులకు ఉచితంగా సివిల్స్, గ్రూప్స్, బ్యాంకింగ్, రైల్వే తదితర పోటీ పరీక్షల శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా సమానత్వం, సామాజిక న్యాయం లక్ష్యాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అంబేద్కర్ చూపిన "చదువు -- చైతన్యం సంఘటితం కండి" అనే మార్గాన్ని ఆచరణలో పెట్టే కేంద్రంగా అంబేద్కర్ నాలెడ్జ్ టవర్ నిలవబోతుందని పేర్కొన్నారు. రూ.110 కోట్లతో అంబేద్కర్ నాలెడ్జ్ టవర్, రూ.25 కోట్లతో బాబు జగ్జీవన్‌రామ్ విద్యార్థి వసతి గృహం నిర్మాణం చేపట్టనున్న ప్రభుత్వం, బడుగు బలహీన వర్గాల విద్యా అభ్యున్నతికి కొత్త దిశను చూపనుంది. ఈ రెండు ప్రాజెక్టులు సామాజిక న్యాయం, విద్యా సమానత్వం, అవకాశాల సమీకరణకు ప్రతీకలుగా నిలవనున్నాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# రాష్ట్రంలో వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష





### ఏడాది లోపు అన్ని నిర్మాణ పనులు పూర్తి చేయాలి అధికారులకు మంత్రి ఆదేశం

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీసీ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వైద్య మౌలిక సదుపాయాల నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ఏర్పాటు వేగవంతం చేయాలి**

క్యూర్ (క్యూర్ ) ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ నిర్మాణ పనులను సమీక్షించిన మంత్రి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే 70 శాతం నిర్మాణం పూర్తయిన టీచింగ్ ఆసుపత్రుల్లో వెంటనే వైద్య పరికరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు.

**మూడు నెలల్లో మైనర్, మేజర్ పనులు పూర్తి చేయాలి**

తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలో చేపట్టిన మైనర్, మేజర్ సివిల్ పనులను వచ్చే మూడు నెలల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నిర్మాణ పనులను ఏడాది లోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

**టీచింగ్ ఆసుపత్రుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి**

డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలో నిర్మాణంలో ఉన్న టీచింగ్ ఆసుపత్రుల పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. మూడో విడతలో ప్రారంభమైన టీచింగ్ ఆసుపత్రుల నిర్మాణాలు, భూసేకరణ ప్రక్రియలపై చర్చిస్తూ పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

**నర్సింగ్ కాలేజీలు, హాస్టళ్లు, మాతా-శిశు సంరక్షణ కేంద్రాలపై సమీక్ష**

రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కాలేజీలు, హాస్టళ్లు, టీచింగ్ ఆసుపత్రులు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులు, మాతా-శిశు సంరక్షణ కేంద్రాలు, క్రిటికల్ కేర్ బ్లాకుల నిర్మాణ పురోగతిని మంత్రి సమీక్షించారు. ఆసుపత్రుల ఉన్నతీకరణ పనులతో పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల బ్రాండింగ్‌పై కూడా అధికారులతో చర్చించారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలి**

రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీలు) నిర్మాణాలు, మౌలిక సదుపాయాల పరిస్థితిపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని ఇంజనీరింగ్ మరియు వైద్య ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

**సమావేశంలో పాల్గొన్న అధికారులు**

ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ గౌరవ్ ఉప్పల్, చీఫ్ ఇంజనీర్ శశిధర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిమ్స్‌కు కొత్త డైరెక్టర్.. డా. రాహుల్ దేవరాజ్‌కు మంత్రి శుభాకాంక్షలు





**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

నిమ్స్ (నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) డైరెక్టర్‌గా నియమితులైన డాక్టర్ రాహుల్ దేవరాజ్ సోమవారం సచివాలయంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ రాహుల్ దేవరాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో నిమ్స్ మరింత ముందంజలో నిలవాలని సూచించారు. వైద్య విద్య, పరిశోధన, సూపర్ స్పెషాలిటీ సేవల విస్తరణలో నిమ్స్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. నిమ్స్‌ను దేశంలోనే అత్యుత్తమ వైద్య సంస్థలలో ఒకటిగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, ఆధునిక వైద్య సదుపాయాలను మరింత విస్తరించాలని మంత్రి సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ బీరప్పతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బీరప్ప సేవలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఆయన పదవీకాలంలో నిమ్స్‌లో అవయవ మార్పిడి సేవలు విస్తరించడం, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు బలోపేతం కావడం, సంస్థ ప్రతిష్ఠ మరింత పెరగడం విశేషమని కొనియాడారు. కొత్త డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ నాయకత్వంలో నిమ్స్ మరిన్ని విజయాలు సాధించి, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# నీట్-2026 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**హన్మకొండ, 8 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**


ఈ నెల 21న జరగనున్న నీట్-2026 (నీట్ - యూజీ) ప్రవేశ పరీక్షలను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 12 పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు, తాగునీటి సౌకర్యం, నిరంతరాయ విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నిర్వహణ, వైద్య సేవలు తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన పరీక్ష అని, నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు, తగిన బెంచీలు, ఫ్యాన్లు, లైటింగ్ తదితర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది, అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష నిర్వహణలో పాల్గొనే కేంద్ర నిర్వాహకులు, ఇన్విజిలేటర్లకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని, పరీక్ష గోప్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రపరిచే ప్రక్రియలో నిర్దేశిత నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నీట్ పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నీట్ పరీక్ష జిల్లా కోఆర్డినేటర్, నోడల్ అధికారి బిక్షపతి, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి గౌరీశంకర్, ఈడీఎం శ్రీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.


# ప్రియుడి కోసం కన్నకూతురినే హత్య చేసిన తల్లి..!

**బెంగళూరు(జై భీమ్ న్యూస్)**

బెంగళూరులో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. దావణగెరెకు చెందిన ప్రవీణ్, ప్రియాంక దంపతులకు 17 ఏళ్ల క్రితం వివాహం కాగా, వీరికి 15 ఏళ్ల కుమారుడు, 6 ఏళ్ల కుమార్తె ఉన్నారు. కాడుగోడి ప్రాంతంలో నివసిస్తున్న సమయంలో ప్రియాంకకు తన బాల్య స్నేహితుడు మోహన్‌తో మళ్లీ పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా వివాహేతర సంబంధానికి దారితీయగా, గత రెండేళ్లుగా ఇద్దరూ సన్నిహితంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన భర్త ప్రవీణ్ ఆమెను మందలించడంతో, ప్రియాంక తన కుమారుడిని భర్త వద్ద వదిలి, కుమార్తెను వెంట తీసుకుని మోహన్‌తో కలిసి సహజీవనం ప్రారంభించింది. అయితే మూడు నెలల క్రితం తన కుమార్తె మరణించిందని ప్రవీణ్‌కు ఫోన్ చేసి తెలిపిన ప్రియాంక, ఆహారం వికటించడం వల్లే చిన్నారి మృతి చెందిందని చెబుతూ పోస్ట్‌మార్టం నివేదికను కూడా అందజేసింది. అయితే నివేదికపై అనుమానం వచ్చిన ప్రవీణ్ దానిని విదేశాల్లో ఉన్న తన వైద్య మిత్రుడికి పంపించగా, అందులో పలు లోపాలు ఉన్నాయని, చిన్నారి మరణం సహజం కాదని, హత్య జరిగి ఉండే అవకాశాలు ఉన్నాయని అతడు సూచించాడు. దీంతో ప్రవీణ్ కాడుగోడి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు కేసులో కీలక ఆధారాలు సేకరించి, ప్రియాంక ప్రియుడు మోహన్‌ను అరెస్టు చేశారు. ప్రధాన నిందితురాలిగా భావిస్తున్న ప్రియాంక ప్రస్తుతం పరారీలో ఉండగా, ఆమె కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అలాగే తప్పుడు పోస్ట్‌మార్టం నివేదిక జారీ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆసుపత్రిపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో 7 మంది ఇన్‌స్పెక్టర్లకు బదిలీలు



ORDER

Sub : Warangal Police Commissionerate - Transfer and Postings of Inspectors of Police of Warangal Police Commissionerate - Orders - Issued- Reg.

Ref : PEB C.No.06/A1-PEB/2026, dt.08-06-2026 of Commissioner of Police, Warangal.

*****

In pursuance of the orders contained issued vide reference cited, the following Inspectors of Police of Warangal Police Commissionerate are transferred and posted to the places noted against each with immediate effect on administrative grounds.

| Sl. No. | Name of the Inspectors S/Smt./Sri | Present place of working | Now Posted to |
|---|---|---|---|
| 1 | K.Praveen Kumar | VR, Warangal | Hanamkonda Traffic PS in the existing vacancy |
| 2 | G.Subba Reddy | VR, Warangal | Task Force, Warangal in the existing vacancy |
| 3 | P.Devender | VR, Warangal | Task Force, Warangal in the existing vacancy |
| 4 | P.Damodar Reddy | VR, Warangal | CCRB, Warangal in the existing vacancy |
| 5 | V.Cheralu | VR, Warangal | VR, Warangal and attached to TTI, Warangal |
| 6 | O.Ramesh | VR, Warangal | PCR, Warangal in the existing vacancy and attached to AHTU, Warangal |
| 7 | A.Praveen Kumar | VR, Warangal and attached to IT Core, Warangal | Continued in IT Core Cell, Warangal with additional duties of PCR, Warangal and Command Control Centre, Warangal |


**వరంగల్, 8 జూన్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీఆర్ లో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు ఇన్‌స్పెక్టర్లను వివిధ విభాగాలకు బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం కె. ప్రవీణ్ కుమార్‌ను హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు, జి. సుబ్బారెడ్డిని టాస్క్ ఫోర్స్‌కు, పి. దేవేందర్‌ను టాస్క్ ఫోర్స్‌కు, పి. దామోదర్ రెడ్డిని సీసీఆర్‌బీకు నియమించారు. వి. చేరాలను వీఆర్‌లో కొనసాగిస్తూ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (టిటిఐ)కు అటాచ్ చేశారు. అలాగే ఓ. రమేష్‌ను పీసీఆర్ కు పోస్టింగ్ ఇచ్చి ఏహెచ్‌టీయూకు అటాచ్ చేయగా, ఏ. ప్రవీణ్ కుమార్‌ను ఐటీ కోర్ సెల్‌లో కొనసాగిస్తూ పీసీఆర్, కమాండ్ కంట్రోల్ సెంటర్‌ల అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# తక్కువ నీటి అవసరమున్న పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి: జిల్లా కలెక్టర్ సత్య శారద

**నెక్కొండ, 8 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**





ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటి అవసరమున్న పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నెక్కొండ మండలంలోని నెక్కొండ గ్రామపంచాయతీలో సోమవారం నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జూన్ మొదటి లేదా మూడో వారంలో వర్షాలు కురిస్తే వరితో పాటు అంతర్ పంటలను వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సాగు చేయాలని, జూలైలో వర్షాలు ప్రారంభమైతే కందులు, మినుములు, పత్తి, మొక్కజొన్న వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. అధిక దిగుబడుల కోసం రసాయన ఎరువులు, పురుగుమందులను విచక్షణారహితంగా వినియోగించవద్దని హెచ్చరించిన కలెక్టర్, వాటి అధిక వినియోగం మానవ ఆరోగ్యంతో పాటు నేల సారవంతతను దెబ్బతీస్తుందని తెలిపారు. సేంద్రియ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, తడి చెత్త, పొడి చెత్త, బయో వేస్ట్, సానిటరీ వేస్ట్‌లను వేర్వేరుగా సేకరించి రీసైక్లింగ్‌కు సహకరించాలని సూచించారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), జనాభా లెక్కల కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. సరైన ధ్రువపత్రాలు సమర్పించడం ద్వారా ఓటు హక్కును పరిరక్షించుకోవచ్చని తెలిపారు. ఆడపిల్లల విద్యకు కుటుంబాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, బాల్య వివాహాలను అరికట్టేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యంతో పాటు కుటుంబాభివృద్ధిపైనా ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, ఎంపీడీవో, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఇచ్చే సబ్సిడీ విత్తనాల దుర్వినియోగం






**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఇచ్చే సబ్సిడీ పల్లి విత్తనాలు వికారాబాద్ జిల్లాలోని దోమ, కులకచ్చర్ల మండల రైతులకు ఇవ్వకుండా, అక్రమంగా దారి మళ్ళించడం పై వ్యవసాయ శాఖ సంచాలకులను కలిసి బీ ఆర్ ఎస్ నాయకులు వివరణ కోరడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు వెంటనే సబ్సిడీ విత్తనాలను అందజేసి ఎరువులను పురుగుల మందులను సకాలంలో అందజేయాలని అక్రమంగా దారి మళ్లించిన పల్లి విత్తనాలను వెంటనే రైతులకు అందజేయాలని లేనియెడల బీ ఆర్ ఎస్ పార్టీ తరఫున భారీ ఉద్యమం చేపడుతామని, ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్ లో కూడా సబ్సిడీ విత్తనాల దుర్వినియోగంపై వార్తాపత్రికల్లో రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని తెలియజేశారు. అధికారులు ఎమ్మెల్యే దుర్వినియోగం అయినా విత్తనాల గురించి తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. లేనిపక్షంలో రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుందని రైతుల తరపున ఆందోళన చేపడతామని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ కౌన్సిలర్లు చంద్రకళ జాక్ రవికుమార్ మీది గడ్డ శ్రీనివాస్ వార్ల రవి తాహెర్ అలీ శశాంక్ రెడ్డి నరేష్ యాదవ్ మాజీ కౌన్సిలర్ కృష్ణ సేవియా నాయక్ మంగు సంతోష్ తదితరులు ఉన్నారు.

## హన్మకొండ జిల్లా డీఐఈఓను సస్పెండ్ చేయాలి: డీఎస్ఏ డిమాండ్






**హన్మకొండ, జూన్ 8 / జై భీమ్ న్యూస్ :**

హన్మకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డీఐఈఓ) వేణుగోపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డీఎస్ఏ) డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీఎస్ఏ హన్మకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని అనేకసార్లు వినతిపత్రాలు అందించినప్పటికీ డీఐఈఓ స్పందించలేదని ఆరోపించారు. కనీస తనిఖీలు కూడా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం విచారకరమని అన్నారు. జిల్లాలో అనుమతులు లేకుండా నడుస్తున్న అనేక జూనియర్ కళాశాలలు ఉన్నాయని, ఒకే బ్రాంచ్‌కు అనుమతి తీసుకుని పలుచోట్ల శాఖలను నిర్వహిస్తున్న కళాశాలలపై కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. విద్యా శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డీఐఈఓపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డీఎస్ఏ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శశిధర్, జాషువా తదితరులు పాల్గొన్నారు.


## ఆర్ఎస్ఐగా పదోన్నతి పొందిన కుమారస్వామికి సీపీ సన్ ప్రీత్ సింగ్ అభినందనలు

**వరంగల్, 8 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**




పోలీసు శాఖలో అప్పగించిన విధులను అధికారులు సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఆర్ఎస్ఐగా పదోన్నతి పొందిన ఏ. కుమారస్వామి సోమవారం పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సన్‌ప్రీత్ సింగ్ ఆయన భుజాలపై పదోన్నతి చిహ్నాలను అలంకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విధుల్లో ఎల్లప్పుడూ నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఉన్నతాధికారులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. పదోన్నతి పొందిన ఏ. కుమారస్వామికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# ఆకాశమంత ఆదర్శం ప్రజాసేవ





**అవార్డుల కన్నా ప్రజాసేవే మిన్న**

**తిరుగులేని ప్రజాసేవే అరుదైన అవార్డులకు చేరువయ్యేలా చేస్తుంది**

**డాక్టర్ అనిత రెడ్డిని వరిస్తున్న అవార్డులు**

**అవార్డుల పంట అంతా సులభం కాదు**

**ప్రజాసేవలో పొందుకున్న వార్డులు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి**


**ఆత్మవిశ్వాసంతో పని చేస్తే అవార్డులకు తిరుగుండదు**

**వ్యక్తిగత ఫలితాలు ఆశించని ఒకే ఒక మార్గం ప్రజాసేవ**

**ఆర్థిక వనరులు ఎంత కష్టమైనా ప్రజాసేవను దాటిపోకూడదు**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

ప్రజలతో, మానసిక వికలాంగులతో, మమేకమై పనిచేయడం అసాధ్యమైనటువంటిదని డాక్టర్ అనిత రెడ్డి తెలిపారు.వ్యక్తిగతంగా చేస్తున్న ప్రజాసేవ అవార్డులను పెంపొందిస్తాయనడంలో ఎలాంటి అతియోశక్తి లేదు గాని కొన్ని సందర్భాల్లో ఎంత గొప్ప అవార్డులను పొందుకుంటున్నప్పటికిని ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు కొనసాగించే మానసిక దివ్యాంగ వికలాంగుల సేవ ఊహకందని కీర్తి ప్రతిష్టలను తెచ్చిపెడుతుందన్నారు. అల్పులకు అణగారిన వర్గాలకు,సామాన్యులకు నిరుపేదలకు దివ్యాంగులకు,మానసిక వికలాంగులకు, నిరంతరంగా చేస్తున్న సేవల వల్లే ఇలాంటి ఉన్నతమైన అవార్డులు వరిస్తున్నాయని గర్వంగా చెప్పగలమన్నారు.ప్రతి ఏటా లెక్కకు మించిన ప్రజాసేవ కార్యక్రమాలతో పాటు యువత భవిష్యత్ మార్గాలను ఎంచుకునే విధంగా కొనసాగిస్తున్న యువత సన్మార్గంలో నడుచుకునే అవగాహన కార్యక్రమాలను చేపడుతూ బెస్ట్ లీడర్ క్వాలిటీషిప్ తోపాటు సమాజసేవకురాలుగా ప్రత్యేకమైన గుర్తింపును పొందుకున్నందునే ఇలాంటి ఉత్తమమైన అవార్డు లభిస్తున్నాయని, యువతతో పాటు ప్రజాసంఘాలు అభినందిస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్, కన్జ్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వారి బెస్ట్ లీడర్ అవార్డు అందుకున్న డాక్టర్ అనితా రెడ్డిని వరించడం తను కొనసాగిస్తున్న సేవలకు మరింత బలాన్ని మరింత ఉత్సాహాన్ని చేకూర్చే విధంగా ఉందని భావించాల్సి ఉంటుందన్నారు.అదే సందర్భంలో గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ , కన్జ్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వారి బెస్ట్ లీడర్ అవార్డు డాక్టర్ అనితా రెడ్డికి చైర్మన్ డాక్టర్ చక్రవర్తి అందించారు, డాక్టర్ అనితా రెడ్డి సమాజాన్ని, మనుష్యులను అవగాహన కార్యక్రమాలతో మార్పు తీసికొని వస్తున్న తీరు అందరికి స్ఫూర్తి నిస్తుందని హ్యూమన్ రైట్స్, కన్జ్యూమర్ ప్రొటెక్షన్, ఆంటీ కరప్షన్ పై అవగాహన కార్యక్రమాలు విరివిగా చేపట్టడం యువతలో మార్పు తీసికొని రావడం వారి కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించడంతో డాక్టర్ అనితా రెడ్డి కి మా సంస్థ తరపున ఈ సర్టిఫికేట్ ,అవార్డు అందించామని సంస్థ చైర్మన్ చక్రవర్తి అన్నారు, డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ బెస్ట్ లీడర్ అవార్డు లభించినందుకు సంతోషముగా ఉందని, కానీ ఇంకా విరివిగా సమాజహితం కోరే కార్యక్రమాలు చేపడతానని, హ్యూమన్ రైట్స్ అండ్ ఆంటీ కరప్షన్ పై ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయని ప్రతి ఒక్కరూ తమతో చేయి కలపాలని డాక్టర్ అనితా రెడ్డి పిలుపు నిచ్చారు. డాక్టర్ అనితా రెడ్డి, అనురాగ్ సొసైటీ చైర్మన్ కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు.




# ప్రజారక్షణకు పాటుపడుతున్న సిఐ సైదులే్

**సీఐ సైదుల్ ను ప్రత్యేకంగా కలిసిన డాక్టర్ బరిగల శివ**

**శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో సంపూర్ణ పరిజ్ఞానం కలిగిన సీఐ**

**ప్రజల మేలుకొరకు పరితపించే అధికారి**

**ఉన్నత భావాలను ప్రభావితం చేయగల సమర్థులు**

**జై భీమ్ ఆశయాలను క్షుణ్ణంగా వివరించిన సంస్థ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ**

**బేగంపేట్ జై భీమ్ న్యూస్:-**

ప్రజలకు రక్షణ కల్పించడంలో తన వంతు కర్తవ్యాన్ని కనపరుస్తున్న బేగంపేట్ సిఐ సైదుల్ ప్రజాదారణ పొందుకుంటున్నారని డాక్టర్ బరిగెల శివ అభినందించారు.సోమవారం బేగంపేట్ సీఐ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ బరిగెల శివ హైదరాబాద్ బేగంపేట్ పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) సైదుల్ నిర్వహిస్తున్న విధుల పట్ల అత్యంత అభిమానాన్ని కనపరిచారు.ప్రజా రక్షణ కోసం కట్టుబడి పని చేస్తే సిఐ స్థాయి అధికారులకు ఎంతటి పేరు ప్రఖ్యాతలు వస్తాయో సీఐ సైదుల్ తన విధి నిర్వహణలో కనపరుస్తున్న ప్రత్యేక శ్రద్ధ తన వ్యక్తిగత కీర్తి ప్రతిష్టలను పెంచుతున్నాయన్నారు. ఈ సందర్భంగా సీఐ సైదుల్ గారికి శుభాకాంక్షలు తెలియజేసి,మొక్కను అందజేసి సత్కరించారు. సమాజ సేవ, ప్రజా సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న సేవలను డాక్టర్ బరిగెల శివ అభినందించారు. ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావాలని ఆకాంక్షిస్తూ సీఐ సైదుల్ తో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో స్నేహపూర్వక వాతావరణంలో పరస్పర అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## కార్పొరేట్ బడా బాబులకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వం: ఎంసీపీఐ(యు)






**హన్మకొండ, 8 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల దేశంలోని ప్రజలు, రైతులు, కార్మికులు, ఆదివాసీలు తీవ్రమైన సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలను ఎదుర్కొంటున్నారని ఎంసీపీఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్. హంసారెడ్డి ఆరోపించారు. ఎంసీపీఐ(యు) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సోమవారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హంసారెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, ధనిక-- పేదల మధ్య అంతరం, పారిశ్రామిక యూనిట్ల మూతపడడం, వ్యవసాయ సంక్షోభం వంటి సమస్యలు తీవ్రరూపం దాల్చాయని అన్నారు. పెట్రోల్, డీజిల్, సహజవాయువు, ఎరువుల ధరల పెంపుతో సామాన్య ప్రజలపై భారీ ఆర్థిక భారం పడుతోందని, ఈ ధరల పెంపులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నిరుద్యోగ భృతి అందించాలని, అమెరికాతో కుదుర్చుకునే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం నుంచి వ్యవసాయ, పాడి ఉత్పత్తులు, పండ్లు, కూరగాయలను మినహాయించాలని కోరారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కి చట్టబద్ధ హోదా కల్పించి, డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ సిఫార్సుల మేరకు సి2ం50 శాతం ఫార్ములా ప్రకారం అన్ని వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని, రైతులు, కార్మికులకు 60 సంవత్సరాల వయస్సు తర్వాత నెలకు రూ.20 వేల సామాజిక భద్రతా పెన్షన్ అందించాలని, రైతులు మరియు వ్యవసాయ కార్మికుల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. మహిళలు, ఆదివాసీలు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలను అరికట్టి దోషులను కఠినంగా శిక్షించాలని, ఓటు హక్కు, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ ప్రాథమిక హక్కులను పరిరక్షించాలని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఈడీ, సీబీఐ వంటి సంస్థలను దుర్వినియోగం చేయడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ, సీబీఎస్ఈ మూల్యాంకన కుంభకోణాలపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, సంబంధిత మంత్రి రాజీనామా చేయాలని కోరారు. అంతర్జాతీయ అంశాలపై స్పందిస్తూ ఇరాన్, వెనిజులాపై అమెరికా దురాక్రమణ చర్యలను, క్యూబాపై బెదిరింపులను ఖండించారు. ఉత్తరప్రదేశ్ పారిశ్రామిక ప్రాంతాల్లో తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న కార్మికులను వేధించకుండా వారికి న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు చిరుపూరు ఓదయ్య, కూతూరు ఇంద్రారెడ్డి, అన్నబోయిన ప్రేమలత, కునూరు వెంకటేశ్వర్లు, బండారి మమత, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి మహాసభకు సర్వం సిద్ధం

**మహిళల ఆర్థిక సాధికారతకు చారిత్రక మైలురాయి**
**మహిళా శక్తి మహాసభను విజయవంతం చేయండి**
**రాష్ట్ర మహిళలకు మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్ పిలుపు**

**హైదరాబాద్, జూన్8(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ మహిళా సాధికారత చరిత్రలో మరో సువర్ణ అధ్యాయానికి హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదిక కానుంది. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ నిర్వహిస్తున్న 'మహిళా శక్తి మహాసభ'కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 25 వేల మంది మహిళలు హాజరుకానున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, ఉపాధి విస్తరణ, వ్యాపారాభివృద్ధి, నిర్ణయాత్మక భాగస్వామ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా అమలు చేస్తున్న కార్యక్రమాలకు ఈ మహాసభ ప్రతీకగా నిలవనుంది. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆధ్వర్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. మహాసభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మహిళా సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, మహిళల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఆయన సభలో వివరించనున్నారు. అదే వేదికపై మహిళా సంఘాలకు ప్రస్తుతం అందుతున్న రూ.5 లక్షల రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే కీలక నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. సందర్భంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద రూ.500 కోట్ల చెక్కులు, మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ఆర్టీసీ అ÷-దదె బస్సుల హైర్ చార్జీల కింద రూ.20.30 కోట్ల చెక్కులు పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా కొత్త బస్సుల కొనుగోలు కోసం టీజీఎస్ఆర్టీసీకి రూ.199 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. మహిళా సంఘాల భాగస్వామ్యంతో కొనుగోలు చేసి ఆర్టీసీకి అ÷-దదెకిచ్చిన 553 బస్సులను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించనున్నారు. మహిళల ఆర్థిక భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ వినూత్న నమూనా దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఇప్పటివరకు కలిగిన రూ.10,700 కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనాలను సభలో వివరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మహిళల జీవితాల్లో తీసుకొచ్చిన సానుకూల మార్పులను ప్రజలకు తెలియజేయను న్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మహిళలు తమ సంఘాలకు చెందిన సొంత బస్సుల్లో హైదరాబాద్‌కు చేరుకునేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నారు. తెలంగాణ నలుమూలల నుంచి మహిళా శక్తి ఒకే వేదికపై సమీకృతం కానున్న ఈ మహాసభ, మహిళల ఆర్థిక ప్రగతి ప్రయాణంలో మరో చారిత్రక మైలురాయిగా నిలవనుంది. ÷రిళిమవారం సాయంత్రం పరేడ్ గ్రౌండ్‌లో సభ ఏర్పాట్లను మంత్రులు దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మహిళల రాకపోకలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే భాగస్వాములుగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతం, ఆర్థిక స్వావలంబన, సూక్ష్మ వ్యాపారాల విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపునకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఈ మహాసభలో భాగస్వామ్యం కావాలని, మహిళా ఐక్యత, ఆత్మవిశ్వాసం, ఆర్థిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పే ఈ చారిత్రక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.



## హనుమకొండ జిల్లా డీఎంహెచ్‌వోగా డాక్టర్ ఎస్. దుర్గా రాంకుమార్ బాధ్యతల స్వీకరణ



**హన్మకొండ, 8 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఎస్. దుర్గా రాంకుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన బదిలీలలో భాగంగా కూకట్‌పల్లి జోన్ డీఎంహెచ్‌వోగా విధులు నిర్వహిస్తున్న ఆయనను హనుమకొండ జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు హనుమకొండకు చేరుకున్న డాక్టర్ దుర్గా రాంకుమార్ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రిపోర్ట్ సమర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌వో) శ్రీనివాస్‌లను కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా, ప్రస్తుతం హనుమకొండ జిల్లా డీఎంహెచ్‌వోగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అల్లం అప్పయ్యను ములుగు జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే డిప్యూటీ సివిల్ సర్జన్‌లుగా డాక్టర్ సీహెచ్. మురళి, డాక్టర్ పవిత్రలు హనుమకొండ జిల్లాకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది డాక్టర్ ఎస్. దుర్గా రాంకుమార్‌కు అభినందనలు తెలియజేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో మదన్ మోహన్ రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ రుబీనా అఫ్రోజ్, ఏవో కోలా రాజేష్, జిల్లా మాస్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, హెచ్ఈఈఓ చంద్రశేఖర్, డీపీఓ రుక్మొద్దీన్, ప్రసన్న కుమార్, ఫాతిమా తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ సివిల్ సర్జన్‌గా డాక్టర్ పవిత్ర బాధ్యతల స్వీకరణ



**వరంగల్, 8 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి బదిలీపై వచ్చిన డాక్టర్ పవిత్ర వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఆమె నూతన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, డాక్టర్ పవిత్రకు వైద్య ఆరోగ్య రంగంలో విశేష అనుభవం ఉందని తెలిపారు. ఆమె సేవలను దృష్టిలో ఉంచుకుని త్వరలోనే ప్రోగ్రాం అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించనున్నట్లు వెల్లడించారు. డాక్టర్ పవిత్ర నియామకంతో జిల్లాలో వైద్య ఆరోగ్య కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది డాక్టర్ పవిత్రకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమర్థవంతంగా కేసుల పరిష్కారం

**సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలి**
**వీడియో కాన్ఫరెన్స్‌లో డిజిపి సివి ఆనంద్**

**నిజామాబాద్,జూన్8(జై భీమ్ న్యూస్) :**

పోలీస్ శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సీసీడీఎన్ఎస్ 2.0(క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టం), ఈ-సాక్ష్య అమలుపై డైరెక్టర్ జనరల్ పోలీస్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నిజామాబాద్ జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు. సీసీటీఎన్ఎస్ 2.0 ద్వారా నేరాలు, నేరస్తుల సమాచారాన్ని వేగవంతంగా నమోదు చేయడంతో పాటు దర్యాప్తు పక్రియను డిజిటలైజ్ చేయడం, ప్రజలకు అందించే సేవలను మరింత పారదర్శకంగా, సమ్మర్థవంతంగా చేయడంపై డీజీపీ సూచనలు చేశారు. ఈ-సాక్ష్య వ్యవస్థ ద్వారా నేర సంఘటనకు సంబంధించిన డిజిటల్ ఆధారాలు సేకరించడం, భద్రపరచడం, కోర్టు విచారణలో సమర్పించే విధానాన్ని మరింత స్పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. సంబంధిత అధికారులు ఈ వ్యవస్థల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. పోలీస్ వ్యవస్థను ఆధునికరించడం, దర్యాప్తు నాణ్యతను పెంపొందించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారుల నుండి డిజిటల్ వ్యవస్థ అమలు పురోగతిపై వివరాలు తెలుసుకొని, అవసరమైన మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో నిజామాబాద్ అదనపు డీసీపీ శుభం ప్రకాష్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్, సీటీసీ ఏసీపీలు ప్రకాష్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, మస్తాన్ అలీ, రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, మల్లేష్, సీసీఆర్‌బీ, సీపీఆర్ సీఐలు అంజయ్య, వీరయ్యతోపాటు సీఐలు, ఎస్ఐలు, ఐటీ కోర్స్ సిబ్బంది, స్టేషన్ రైటర్లు, రేషన్ టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ

**సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల సహకారం**

**అధికారులను ఆదేశించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

**హైదరాబాద్,జూన్8(జై భీమ్ న్యూస్) :**

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా భారత ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ పక్రియను విజయవంతం చేసేందుకు ఫీల్డ్ స్థాయిలో విధులు నిర్వహించే బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లకు తగిన భద్రత, సహకారం అందించాలని, అలాగే సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ పోలీస్ లు పెట్రోలింగ్ ను నిర్వహించాలని సంబంధిత పోలీసు అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, హైదరాబాద్ సౌత్ రేంజ్ అదనపు పోలీసు కమిషనర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ తఫ్సీర్ ఇక్బాల్ ఐపీఎస్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పక్రియ ఈనెల 25.06.2026 నుండి ప్రారంభం అవుతుందని, కావున బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని, తిరిగి వాటిని సేకరించాలని ఆయన సూచించారు. అలాగే ఎస్ ఐ ఆర్ పక్రియలో పాల్గొనే బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్ల పేర్లను, ఫోన్ నెంబర్లను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా సమన్వయం చేసుకోవడానికి పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లను కూడా ఎన్నికల అధికారులు సేకరించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ సర్వే పక్రియ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా పోలీసు అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించుకోవాలని డీఈఓలను ఆదేశించారు. ఈసందర్భంగా హైదరాబాద్ సౌత్ రేంజ్ అదనపు పోలీసు కమిషనర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ విధుల్లో పాల్గొనే అన్ని బీఎల్ఓలు, ఇతర అధికారులకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి (డీఈఓ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు / డీఈఓలు, ఆయా జిల్లాల పోలీస్ కమిషనర్లు, డిప్యూటీ సీఈఓ (ఎఫ్ఏసీ), నోడల్ అధికారులు, పీఎం-ఐటీ, ఇతర సంబంధిత అధికారులు కూడా పాల్గొన్నారు.




## పరిసరాల పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం: డిపివో

**నిజామాబాద్,జూన్8(జై భీమ్ న్యూస్) :**

పరిసరాల పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని డీపీవో శ్రీనివాసరావు అన్నారు. భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఆయన పాల్గొని గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. వర్షాకాలం సన్నద్ధతలో భాగంగా ప్రతీ కుటుంబం, వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో పిచ్చి మొక్కలు తొలగించి మురికి కాలువలు శుభ్రం చేసి సరిపడా బ్లీచింగ్ పౌడర్ చల్లి యాంటీ లార్వా స్ప్రే చేస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేయాలన్నారు. సురక్షిత తాగునీరు అందే విధంగా గ్రామపంచాయతీలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంట్లోనే తడి పొడి చెత్తను వేరుచేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అందించాలని అన్నారు. రోడ్డుపై గాని మురికి కాలువల్లో గాని చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ ఇంటికి జల సంరక్షణ-మన సంరక్షణ అనుకొని ఇంకుడు గుంత నిర్మించుకునే విధంగా వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా మొక్కలు నాటడానికి స్థలాలను గుర్తించి వాటిని నాటి, కాపాడాలని కోరారు. ప్రతీ ఇంట్లో ఐదు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ గ్రామంలో జీపీవో, బీఎల్ఓల ద్వారా ఎన్యూమరెషన్ ఫామ్స్ నింపి ఓట్లన్నీ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, సర్పంచ్ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మహిళా సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 13 ఫిర్యాదులు స్వీకరణ

**నిజామాబాద్,జూన్8(జై భీమ్ న్యూస్) :**

నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాధితుల సమస్యలపై నిర్వహిస్తున్న పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో 13 ఫిర్యాదులు స్వీకరించినట్లు నిజామాబాద్ అదనపు డిసిపి(అడ్మిన్) శుభం ప్రకాష్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కామారెడ్డి ఎస్పీ, నిజామాబాద్ ఇన్‌చార్జి సీపీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు నిజామాబాద్ అదనపు బాధితుల ద్వారా ఫిర్యాదులు స్వీకరించారు. చట్టపరమైన చర్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు అవసరమైన సూచనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బాధితుల సమస్యలను నేరుగా పోలీస్ అధికారికి చెప్పుకునేందుకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఈ పోలీస్ ప్రజావాణి కొనసాగించినట్లు వెల్లడించారు. బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు, సీఐలను ఫోన్‌లో ఆదేశించారు. అంతేకాకుండా బాధితులు మూడో వ్యక్తితో పని లేకుండా నేరుగా ఇక్కడికి వచ్చి తమ సమస్యలపై ఫిర్యాదు చేసే అవకాశం ఉందని అదనపు డీసీపీ శుభం ప్రకాష్ వెల్లడించారు.

## జగిత్యాల పరిసర చెరువులను కాపాడండి

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన జీవన్ రెడ్డి**

**జగిత్యాల,జూన్8(జై భీమ్ న్యూస్) :**

జగిత్యాల అర్బన్, రూరల్ మండల పరిధిలో చెరువులు, కుంటలకు హద్దులు నిర్ణయించి ఆక్రమణలు తొలగించే చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జీవన్ రెడ్డి ప్రజావాణిలో ఆర్డీఓ మధుసూదన్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ చెరువులు, కుంటలు ప్రధానమైన అంశమని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువులు, కుంటలు ఎక్కడా ఆక్రమణకు గురైన కానీ ఆక్రమణలను తొలగింప చేసి చెరువులను పునరుద్ధింపజేయడం ప్రభుత్వ బాధ్యతగా పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా వచ్చేసరికి మోతే చెరువు, ముప్పారపు చెరువు, జగిత్యాల పట్టణ సరిహద్దులో ఉన్నాయి. పట్టణ సరిహద్దుల్లో ఉండడంతోని పూర్తిగా ఆక్రమణకు గురవుతున్నాయని తెలిపారు. చెరువులను మట్టితో నింపేయడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోందని, దీనివల్ల భూగర్భ జలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చేపల వృత్తిలో ఉన్న మత్స్య కార్మికులు వారి వృత్తికి ఆటంకం ఏర్పడుతోందని చెప్పారు. మోతే గ్రామంలోని ముప్పారపు చెరువు సంబంధించి పలు పర్యాయాలు కలెక్టర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేయాలని, ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ నిర్ధారణ చేయడంతో పాటుగా వాటి పరిధి లోపల మట్టితో నింపిన ఆక్రమణలు తొలగింపు చేయాలని విజ్ఞప్తి చేశారు. జగిత్యాల సరిహద్దుల్లో ఉన్న ముప్పారపు చెరువు, తిమ్మాపూర్, రఘురాములకోట, తిప్పన్నపేట, చెరువుల ఆక్రమణలను తొలగించి ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ నిర్ధారించాలన్నారు. అలాగే సారంగాపూర్ మండలానికి సంబంధించి నాగులకుంటా మత్స్య సహకార సంఘ సభ్యులు వీరు సమాజంలో అధిక జనాభా ముదిరాజులేదనని, వారి సమస్యను పరిష్కరించాలని ఆర్‌డీవోను విజ్ఞప్తి చేశారు. ఆర్డీవో సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట నాయకులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

**మెడికల్ బోర్డు తదితర సమస్యలుపై సమ్మె నోటీసు**

**గోదావరిఖని,జూన్8(జై భీమ్ న్యూస్) :**

సింగరేణి సంస్థలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి యాజమాన్యానికి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ సోమవారం సమ్మె నోటీసు జారీ చేసింది. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం ఇతర సమస్యలను పరిష్కరించక పోవడంతో విసిగి వేసారిన గుర్తింపు కార్మిక సంఘం చివరకు సమ్మె చేయడం తప్ప మరో మార్గం లేదని సమ్మె నోటీసు జారీ చేసింది.యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలోని నాయకులు సమ్మె నోటీసును అందజేశారు. కాగా ఎప్పటినుండి సమ్మె చేయాలని విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇదిలావుంటే సింగరేణి సంస్థలో వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని విజిలెన్స్ మారు పేర్ల సమస్యను పరిష్కరించాలనే డిమాండ్ తో ఈనెల 13న గోదావరిఖనిలో భారీ పాదయాత్ర నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి తెలిపారు. గోదావరిఖని పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించకుండా డిపెండెంట్ ఉద్యోగాలను అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టడానికి గోదావరిఖని పట్టణంలోని విఠల్ నగర్ హనుమాన్ టెంపుల్ నుండి రామగుండం డివిజన్-1 జనరల్ మేనేజర్ కార్యాలయానికి చేపట్టిన భారీ పాదయాత్ర ఉంటుందని చెప్పారు. ఈ పాదయాత్రకు పెద్ద సంఖ్యలో సింగరేణి కార్మికులు డిపెండెంట్లు హాజరు కావాలని నిరసన తెలియజేయాలని ఆయన కోరారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థలు 18 వేల మందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలలో ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా మెడికల్ బోర్డు నిర్వహించకుండా కాలయాపన చేస్తోందని ఆయన విమర్శించారు. గతంలో డిపెండెంట్ ఉద్యోగాలు పొందిన వారిపై విచారణ చేపడతామని చెప్పడం చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ వైఖరితో ఉందనేది అర్థమవుతుందన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలు ఇతర అంశాలపై మాజీ మంత్రి హరీష్ రావు చేస్తున్న పోరాటానికి మద్దతుగా స్థానికంగా సింగరేణి ఉద్యోగుల డిపెండెంట్ లకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మెడికల్ బోర్డు డిమాండ్‌తో పాటు విజిలెన్స్ కేసుల పేరిట ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న అంశంపై దీనికి తోడు మారుపేర్ల సమస్యతో ఉద్యోగాలు లభించకుండా వేచి చూస్తున్న వారికి న్యాయం చేసేందుకు పోరాటం చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టీబీజీకేఎస్ నాయకుడు పర్లపల్లి రవి, బీఆర్ఎస్ నాయకులు జెవి రాజు, పున్నం, శశి కుమార్, వాసర్ల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మున్సినల్ కమిషనర్‌గా రాఘవేంద్ర

**జగిత్యాల,జూన్8(జై భీమ్ న్యూస్) :**

కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌గా రాఘవేంద్ర సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్-2 అధికారిగా ఎంపికై శిక్షణ అనంతరం మొదటిసారిగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా రాఘవేంద్ర నియమితులయ్యారు. ఇక్కడ గతంలో ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వర్తించిన శ్రీనివాసరావు ధర్మపురి మున్సిపల్ కమిషనర్ గా ఉన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాఘవేంద్రను మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఉద్యోగులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# గ్రామాల వికాసమే ప్రభుత్వ లక్ష్యం

**ఆదిలాబాద్,జూన్8(జై భీమ్ న్యూస్) :**

గ్రామాల వికాసమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లాలోని నార్నూర్ మండలం కొత్తపల్లి (హెచ్) గ్రామంలో సర్పంచ్ చౌహన్ దిగంబర్ అధ్యక్షతన సోమవారం ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభకు కలెక్టర్ ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. ప్రత్యేక గ్రామ సభల ద్వారా సమస్యలు తెలుసుకుని దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వానాకాలం ప్రారంభం కావడంతో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించకుండా, ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహా సూచనలు తప్పనిసరిగా పాటించాల న్నారు.అంగన్‌వాడీ కేంద్రం వద్ద నూతనంగా నిర్మించిన మరుగుదొడ్డి, ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.ఈ సమావేశంలో ఉట్నూర్ ఆర్డీవో మోహన్ సింగ్,డీఎల్‌పీవో ప్రభాకర్, ఏడీ శ్రీధర్ స్వామి, తహసీల్దార్ జాడి రాజా లింగం, ఎంపీడీవో పూల్లారావ్, డీఈ శ్రీనివాస్, వైద్యాధికారి జితేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఆకాష్, పంచాయతీ కార్యదర్శి మనోజ్, ఆయా శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పాఠశాలలను కుదించే కుట్ర

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కవిత**

**హైదరాబాద్,జూన్8(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సమీకృత పాఠశాలలు నిర్ణయంపై టిఆర్ఎస్ చీఫ్ కె.కవిత మండిపడ్డారు. రాష్ట్రంలోని 27,000 పాఠశాలలను 4,000కు కుదించనున్నట్లు సిఎం ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని సోమవారం విడుదల చేసిన ఒక వీడియో ప్రకటనలో ఆమె పేర్కొన్నారు. పేద విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను విద్యకు దూరం చేసేలా ఉన్న ఈ నిర్ణయం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా సిఎం కనీసం సమీక్ష కూడా నిర్వహించలేదని మండిపడ్డారు. ఇప్పుడు పాఠశాలలు మూసివేస్తున్నామని ప్రకటించారని, విద్యాశాఖపై ప్రభుత్వానికి కనీస పట్టు లేదని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని అన్నారు. బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 27,000 ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులుండగా, 12,000 ప్రైవేట్ స్కూళ్లలో 35 లక్షల మంది చదువుతున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకేచోట విద్య, ఉచిత రవాణా, భోజన వసతులతో కూడిన 'సమీకృత పాఠశాలలను' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# గురుకులాల్లో అడ్మిషన్ల నుంచి పూర్తి పారదర్శకత పాటించాలి

**విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్యపై రాజీ లేదు**

**ఫుడ్ పాయిజన్ ఘటనలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు**

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీక్ష**

**హైదరాబాద్,జూన్8(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు రాష్ట్రంలోని పేద, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే జ్ఞాన కేంద్రాలని, విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్య, పోషకాహార విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు స్పష్టం చేశారు. జూన్ విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్) పరిధిలోని ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, జోనల్ అధికారులు, ప్రధాన కార్యాలయ సిబ్బందితో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ గురుకులాలు నేడు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తూ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయని అన్నారు. ఈ స్థాయికి తీసుకురావడంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అయితే సాధించిన విజయాలతో సంతృప్తి చెందకుండా మరింత మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల పెంపు, క్రమశిక్షణ, భద్రత వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యంతో చూడాలని ఆదేశించారు. ఇటీవలి కాలంలో కొన్ని విద్యాసంస్థల్లో చోటుచేసుకున్న ఆహార సంబంధిత ఘటనలను ప్రస్తావించిన మంత్రి, గురుకులాల్లో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల కొనుగోలు నుంచి వంట పక్రియ, నిల్వ, పంపిణీ వరకు ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఒంటశాలలు, స్టోర్‌రూమ్‌లు, డైనింగ్ హాల్స్‌ను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీటి నాణ్యతను తరచూ పరీక్షించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. అకడమిక్ పరంగా ఈ విద్యా సంవత్సరాన్ని మరింత ఫలవంతంగా మార్చేందుకు ప్రతి పాఠశాల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. పీరియడ్ వారీగా పాఠ్యాంశాల బోధన, వారాంత సమీక్షలు, నెలవారీ విద్యా ప్రగతి నివేదికలు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ ప్రత్యేక శ్రద్ధ అవసరమైన వారికి అదనపు అకాడమిక్ సపోర్ట్ అందించాలని చెప్పారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, జేఈఈ, నీట్, క్లాట్, సీయూఈటీ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రవేశాల పక్రియలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన ప్రతి విద్యార్థికి అవకాశం కల్పించాలని, అడ్మిషన్ల విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం లేదా అవకతవకలకు అవకాశం ఇవ్వొద్దని హెచ్చరించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పాఠశాలలు, హాస్టళ్లలో అవసరమైన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పైకప్పుల లీకేజీలు, విద్యుత్ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణ, హాస్టల్ గదులు, వంటశాలలు, మరుగుదొడ్ల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ÷-రతి విద్యార్థిని తమ సొంత పిల్లలుగా భావించి చూసుకోవాలని మంత్రి సూచించారు. వారి విద్యా ప్రగతి మాత్రమే కాకుండా ఆరోగ్యం, మానసిక స్థితి, వ్యక్తిత్వ వికాసం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు. గురుకులాలు కేవలం పరీక్షల్లో మార్కులు సాధించే కేంద్రాలు కాకుండా, సమాజానికి బాధ్యతగల పౌరులను తయారు చేసే సంస్థలుగా నిలవాలని పేర్కొన్నారు. పాధ్యాయులు, సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. సిబ్బంది సంక్షేమం, సేవా సంబంధిత అంశాలు, పరిపాలనా సమస్యలపై సంస్థ యాజమాన్యంతో ప్రత్యేకంగా చర్చించి సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిబ్బంది సంతృప్తి, విద్యార్థుల విజయానికి పరస్పర సంబంధం ఉందని, అందుకే ఉద్యోగుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణ గురుకులాలను దేశంలోనే అత్యుత్తమ రెసిడెన్షియల్ విద్యా వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి, టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి (ఎఫ్ఏసీ) కంభంపాటి శారద, డిప్యూటీ సెక్రటరీ డి. శ్రీనివాసులు, అసిస్టెంట్ సెక్రటరీ (అకౌంట్స్) చిన్న సాయిలు, ఓఎస్‌డీ వై.జే. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్‌లో భారీ ప్రమాదం

**ద్రవరూప స్టీల్ లిక్విడ్ పడి మంటలు**

**9మంది కార్మికుల దుర్మరణం**

**ఏడుగరికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు**

**మంటలు చెలరేగడంతో మృతలు సంఖ్య పెరిగే అవకాశం**

**ఘటన జరిగిన వెంటనే కార్మికులు, ఉద్యోగుల పరుగు**

**ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి.. అధికారులతో ఆరా**

**హుటాహుటిన విశాఖ బయల్దేరిన హోంమంత్రి అనిత**

**విశాఖపట్నం,జూన్8(జై భీమ్ న్యూస్) :**

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం స్టీల్‌ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్‌టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 1,500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం సంభవించడంతో భయాందోళనకు గురైన కార్మికులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిపమాక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మెటల్ ల్యాడల్ నుంచి బకెట్లు కుప్పకూలాయి. ల్యాడల్‌లో ఉన్న ద్రవ లోహం అకస్మాత్తుగా కిందపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ప్రమాదస్థలిలో 9 మంది కార్మికులు మృతిచెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే ప్లాంట్ యాజమాన్యం అత్యవసర భద్రతా చర్యలు చేపట్టింది. గాయపడిన కార్మికులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్లాంట్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ల్యాడల్‌లోని ద్రవ లోహం ఎందుకు కిందపడింది?, సాంకేతిక లోపమా? లేక భద్రతా ప్రమాణాల్లో ఏవైనా నిర్లక్ష్యం జరిగిందా? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అధికారిక నివేదిక వచ్చిన తర్వాతే గాయపడిన వారి సంఖ్య, మరణాల వివరాలు, ప్రమాదానికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కార్మికుల మృతిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా విచారించాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈ ప్రమాదంపై వెంటనే స్పందించారు. విశాఖ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ప్రమాద స్థలంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం పర్యటనలో ఉన్నప్పటికీ, ప్రమాద సమాచారం అందిన వెంటనే హుటాహుటిన ఘటనా స్థలానికి హోంమంత్రి బయలుదేరారు.

# బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**కాశీకి వెళ్తున్న నెల్లూరు బస్సు బోల్తా**

**ముగ్గురు యాత్రికుల దుర్మరణం**

**పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు**

**ఘటనపై సిఎం చంద్రబాబు మంత్రుల దిగ్భ్రాంతి**

**బీహార్ అధికారులతో మాట్లాడాలని చంద్రబాబు ఆదేశం**

**నెల్లూరు,జూన్8(జై భీమ్ న్యూస్) :**

నెల్లూరు జిల్లా నుంచి కాశీ క్షేత్రానికి వెళ్తున్న భక్తుల బస్సు బిహార్‌లో ఘోర ప్రమాదానికి గురైంది. ఔరంగాబాద్ వద్ద యాత్రికుల బస్సును ఒక లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జిల్లాలోని సంగం, ఆత్మకూరు, దుత్తలూరు ప్రాంతాలకు చెందిన ముగ్గురు భక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లిన తమ వారు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో బాధితుల స్వగ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 43 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో సంగం గ్రామానికి చెందిన చౌడం హజరత్తయ్య (60) ఉన్నారు. అలాగే నెల్లూరు మిలటరీ కాలనీ, దర్గా మిట్ట ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్, ఈ యాత్రకు ఆర్గనైజర్‌గా వ్యవహరించిన పసుపులేటి వెంకటేశ్వర్లు (63) ఉన్నారు. వీరితో పాటు ఆత్మకూరు వీవర్స్ కాలనీకి చెందిన తూమా పద్మావతి (43) అనే మహిళ కూడా మృతి చెందారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి సహాయక చర్యలు చేపట్టారు. బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ముగ్గురు చనిపోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సీఎం సానుభూతి తెలిపారు. ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడారు. క్షతగాత్రులకు అందుతోన్న వైద్యంపై ఆరా తీశారు. నెల్లూరు జిల్లా నుంచి 46 మంది యాత్రికులతో కాశీ వెళ్లిన ఈ బస్సు ఔరంగాబాద్ వద్ద మరో వాహనాన్ని బలంగా ఢీకొట్టిందని సీఎంకు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని, 15 మందికి గాయాలయ్యాయని వివరించారు. బిహార్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి బాధితులకు సాయం అందేలా చూడాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ప్రమాదం నుంచి బయటపడిన యాత్రికులను స్వస్థలాలకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సీఎం ఆదేశాల మేరకు బిహార్ ఉన్నతాధికారులతో పాటు అక్కడి స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో ఏపీ అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను గయాలోని అనుగ్రహ నారాయణ మగధ్ మెడికల్ కాలేజ్-హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులంతా క్షేమంగానే ఉన్నారని అధికారులు తెలిపారు. యాత్రికులను స్వస్థలాలకు చేర్చే అంశంపై బిహార్ ప్రభుత్వంతో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. జిల్లా యాత్రికుల మృతిపై మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ప్రమాద వార్తపై తక్షణమే స్పందించిన మంత్రి నారాయణ.. బిహార్ అధికారులతో అత్యవసర సంప్రదింపులు జరిపారు. రోడ్డు ప్రమాదంలో నెల్లూరు జిల్లా వాసుల మృతిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భాం÷-రతి చెందారు. జిల్లా యాత్రికుల మృతిపై విచారం వ్యక్తం చేశారు. బిహార్ రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

## గర్భిణులు కాఫీ తాగొచ్చా?

గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల



పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.

## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?


ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం



తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హోల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి.జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిపుట్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.

## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు

చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు.చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ



చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.

# మునగ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుంది

మన దేశంలో మునగ ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు..? ఇది అందరికీ తెలిసిన విషయమే.. సులువుగా లభించే మునగకాయలను అందరూ ఇష్టపడతారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మునగ చెట్టు ఉంటుంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా వాటి నుంచి లభించే మునగకాయలను తింటారు. మునగ రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలను ఆకర్షిస్తాయి. అయితే.. మునగలో ఉండే విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దగ్గు, జలుబును నివారిస్తాయి. అంతేకాదు, క్యాల్షియం , ఐరన్ మునగలో పుష్కలంగా ఉంటాయి. మగవారికి మునగతో చేసిన వంటకాలు తినాలని చెబుతుంటారు. అయితే.. ఇది మగవారికే కాకుండా.. మహిళలకు కూడా ఎంతో ప్రయోజనాలను కల్గిస్తుంది. మునగలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన నియాసిన్, రిబోఫ్లావిన్ , విటమిన్ బి12 వంటి బి విటమిన్లు కూడా ఉన్నాయి. మునగాలోని యాంటీబయాటిక్ ఏజెంట్లు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే, మునగలో జింక్ ఉంటుంది, ఇది చర్మ సంరక్షణకు చాలా మంచిది. గ్లుటాతియోన్ చర్యను వేగవంతం చేసే లక్షణాలను కూడా మునగ కలిగి ఉంది. శరీరంలో మొటిమలు ఏర్పడటాన్ని తగ్గిస్తుంది. మునగ ఆకు రసం చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు పాల సరఫరాను పెంచడానికి మునగను ఉపయోగిస్తారు. అంతే కాకుండా మురిపంలో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం, విటమిన్ సి, బి, బీటా కెరోటిన్ , అమినో యాసిడ్స్ తల్లి పాలను పెంచడంలో సహాయపడతాయి. మునగ కొవ్వు తగ్గడానికి , బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగలో ఫైబర్ , మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉసిరి ఆకులతో నీరు తాగడం వల్ల కూడా రుతు నొప్పి తగ్గుతుంది. ఉసిరికాయ ఆకులతో నీటిని మరిగించి రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, మునగా యొక్క హెపాటోప్రొటెక్టివ్



ఫంక్షన్ కాలేయాన్ని రక్షించడానికి , టాక్సిన్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. శరీరంలోని క్యాలరీల పరిమాణాన్ని తగ్గించడంలో కూడా మునగ మంచిది. మునగ లైంగిక ఉద్దీపనలో కూడా సహాయపడుతుంది. మునగలో ఉండే కామోద్దీపన సమ్మేళనం టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. ఆహారంలో మునగ పువ్వును చేర్చుకోవడం కూడా స్పెర్మ్ కౌంట్ పెంచడంలో సహాయపడుతుంది.

## పచ్చి ఉల్లిపాయల ప్రయోజనాలు

మన వంటింట్లో దొరికే కూరగాయలలో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉల్లిపాయను తరచుగా తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని అంటూ ఉంటారు. అయితే కొందరు పచ్చి ఉల్లిపాయలు తింటే మరి కొందరు కూరల్లో తినడానికి



ఇష్టపడుతూ ఉంటారు. మనలో చాలామంది పచ్చి ఉల్లిపాయ తినడానికి అసలు ఇష్టపడరు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట. మరి పచ్చి ఉల్లిపాయ తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి ఉల్లిపాయల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, విటమిన్ బీ6, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే పచ్చి ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే ఎన్నో రోగాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలలో యాంటి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అంటే వీటిని మోతాదులో తింటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే పచ్చి ఉల్లిపాయ డయాబెటిక్ పేషెంట్లకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎలా అంటే మధుమేహులు పచ్చి ఉల్లిపాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలను తింటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నార్మల్ గా ఉంటాయట. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ నార్మల్ గా ఉంటే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అంటే వీటిని తినడం వల్ల మంట, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతాయట. ముఖ్యంగా చలికాలంలో కీళ్లనొప్పుల నొప్పుల నుంచి బయటపడాలంటే పచ్చి ఉల్లిపాయలను మోతాదులో తినడం చాలా మంచిదని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవట.

## పళ్ళుతోమకుంటే ఏమవుతుంది..?

చాలా మంది తమ నోటిని దేవుని ఇల్లుగా భావిస్తారు. దానిలోని దంతాలు , ఆ ఒక్క నాలుక అన్ని విధాలుగా నీతిగా , శుభ్రంగా ఉంచబడతాయి. అక్కడ స్వేచ్ఛకు అనుమతి లేదు. అయితే కొన్ని ఉన్నాయి. వారి పొడవాటి నాలుకలను వదులుకోండి. దాంతో వారు గందరగోళానికి గురవుతారు. మరికొందరు పళ్ళ తోముకోవడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి పనుల జోలికి వెళ్లరు.కానీ ఆ ప్రాతిపదికన, బ్రషింగ్‌ను ఒకటి లేదా రెండు రోజులు దాటవేయడం పెద్ద విషయంగా అనిపించదు. అయినప్పటికీ, మీ దంత పరిశుభ్రతను చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడం వలన మీ శరీరం యొక్క మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నోరు మిలియన్ల బ్యాక్టీరియాలకు నిలయం. , మీరు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయకపోతే, బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఇది నోటి దుర్వాసన లేదా తడిసిన దంతాల కంటే అనేక సమస్యలకు దారితీస్తుంది. బ్రష్ చేయని మొదటి కొన్ని రోజుల్లో నోటిలో తక్షణ మార్పులు సంభవిస్తాయి మీరు బ్రష్ చేయడం ఆపివేసినప్పుడు గుర్తించదగిన మొదటి మార్పు దంతాల మీద మృదువైన ఫలకం ఏర్పడటం. ఈ ఫలకం బ్యాక్టీరియాతో నిండిపోయి చిగుళ్లను చికాకుపెడుతుంది. ఇది మంటను కలిగిస్తుంది , ఈ ఎర్రబడిన చిగుళ్ళను తాకినప్పుడు లేదా సున్నితంగా బ్రష్ చేసినప్పుడు సులభంగా రక్తస్రావం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డెంటల్ ప్లేక్ డెంటిన్‌లో డీకాల్సిఫికేషన్‌ను ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఈ వైవిధ్యం ఫలకం మీ దంతాలను నాశనం చేసే ముందు ఎనామెల్ కింద రక్షిత పొరపై 48 గంటలలోపు సంభవిస్తుంది.



## జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు.రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్దానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.



## జీ కి దక్కిన వృషకర్మ శాటిలైట్ హక్కులు ?

తండేల్ తర్వాత అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ 'వృషకర్మ' మూవీకి విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లక్కీ భాస్కర్ ఫేం మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. 2026 డిసెంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. వృషకర్మ శాటిలైట్‌రైట్స్‌ను పాపులర్ టీవీ ఛానల్ జీ తెలుగు దక్కించుకున్నట్టు సమాచారం. జీ తెలుగు భారీ మొత్తానికి వృషకర్మ శాటిలైట్ రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నారట మేకర్స్. వృషకర్మ లో 'లాపతా లేడీస్' ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనుండటంతో.. ఇంతకీ క్రేజీ యాక్టర్‌ను డైరెక్టర్ కార్తీక్ దండు ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై స్టార్ డైరెక్టర్ సుకుమార్ బీవీఎస్ఎన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## పెద్ది కలెక్షన్ల సునామీ

**300 కోట్ల వసూళ్లకు చేరువలో వసూళ్లు**




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ప్రదర్శన కొనసాగిస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే రికార్డు స్థాయి వసూళ్లు సాధిస్తున్న ఈ చిత్రం, ప్రపంచవ్యాప్తంగా కలెక్షన్ల వర్షం కురిపిస్తూ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్య పరుస్తోంది. విడుదలైన మొదటి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా రూ. 135.36 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఆ తర్వాత రెండో రోజు రూ. 46.44 కోట్లు, మూడో రోజు రూ. 54.90 కోట్లు రాబట్టిన ఈ చిత్రం, తొలి మూడు రోజుల్లోనే రూ. 236.7 కోట్ల గ్రాస్ మార్క్‌ను దాటింది. ఆదివారం కూడా అదే జోరు కొనసాగించిన 'పెద్ది' మొదటి వీకెండ్ ముగిసే సరికి ప్రపంచవ్యాప్తంగా రూ. 292.5 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేస్తూ, సినిమాను 'బాక్సాఫీస్ ఛాంపియన్'గా అభివర్ణించింది. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ చిత్రం అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అమెరికా, ఆస్ట్రేలియా, యూకే వంటి కీలక మార్కెట్లలో రామ్ చరణ్‌కు ఉన్న క్రేజ్ మరోసారి ఈ వసూళ్ల ద్వారా స్పష్టమైంది. నాలుగు రోజుల్లోనే దాదాపు రూ. 300 కోట్లకు చేరువైన ఈ సినిమా, వీక్‌డేస్‌లో కూడా ఇదే స్థాయిలో కలెక్షన్లు కొనసాగిస్తే త్వరలోనే రూ. 500 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ 'అచ్చియమ్మ' పాత్రలో నటించారు. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్ కీలకమైన కోచ్ పాత్రలో కనిపించగా, జగపతిబాబు 'అప్పలసూరి'గా, దివ్యేందు శర్మ మరో ముఖ్యమైన పాత్రలో నటించారు.

## పెద్దిలో మంచి పాత్రను చేశా

**జాన్వీని ట్రోల్ చేయడం తగదన్న జగపతిబాబు**

'పెద్ది' బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకుపోతోంది. సినిమాలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు జగపతిబాబు తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రంలో 'అప్పలసూరి' పాత్రలో నటించిన జగపతిబాబు, 'పెద్ది' తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన సినిమా అని పేర్కొన్నారు. మధ్యలో ఎన్నో సినిమాలు చేసినప్పటికీ, ఈ సినిమా విడుదల కోసం ప్రత్యేకంగా ఎదురుచూశానని తెలిపారు. చిత్రం విడుదల తర్వాత ఒక ప్రముఖ దర్శకుడు తనకు ఫోన్ చేసి, 'ఇంత గొప్ప పాత్ర చేసినా మీ గురించి పెద్దగా చర్చ జరగడం లేదు. ఇదే పాత్రను మరో భాష నటుడు చేసి ఉంటే ఇప్పటికే ఎన్నో అవకాశాలు వచ్చేవని చెప్పినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీలో నటులకు లభించే గుర్తింపు గురించి కూడా జగపతిబాబు మాట్లాడారు. 'చాలా సందర్భాల్లో పరభాష నటులకు ఎక్కువ గౌరవం దక్కుతుంది. నేను ఇతర భాషల్లో పని చేసినప్పుడు కూడా అలాంటి ఆదరణను చూశాను. అయితే నాకు దానిపై ఎలాంటి అసంతృప్తి లేదు. కానీ 'పెద్ది' కోసం నేను ఎంత కష్టపడ్డానో నాకు తెలుసు' అని అన్నారు. షూటింగ్ సమయంలో తన పాత్రకు వచ్చిన స్పందనను గుర్తుచేసుకుంటూ, ప్రతి సన్నివేశం పూర్తయిన తర్వాత యూనిట్ సభ్యులు చప్పట్లు కొట్టేవారని చెప్పారు. సినిమా కోసం నా శక్తి మేరకు పనిచేశాను. అందుకే ఈ పాత్రకు మరింత గుర్తింపు రావాలని కోరుకోవడంలో తప్పేమీ లేదు. ఈ సినిమా కోసం నేను నా ప్రాణం పెట్టాను. అందుకే గుర్తింపు అడిగే హక్కు నాకు ఉంది. మిగతా సినిమాల విషయంలో నేను ఎప్పుడూ ఇలా మాట్లాడలేదు అని స్పష్టం చేశారు. ఇక 'పెద్ది'లో హీరోయిన్ జాన్వీ కపూర్ పాత్రపై సోషల్ మీడియాలో వస్తున్న విమర్శల గురించి కూడా జగపతిబాబు స్పందించారు. నటీనటులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ చేయడం సరికాదని అన్నారు. జాన్వీ కపూర్ తనకు అప్పగించిన పాత్రను దర్శకుడు చెప్పిన విధంగానే చేసింది. ఒక పాత్ర లేదా కొన్ని సన్నివేశాలు ప్రేక్షకులకు నచ్చకపోవచ్చు. కానీ దాని కోసం నటిని వ్యక్తిగతంగా విమర్శించడం సరైంది కాదు. కొన్నిసార్లు మంచి ఉద్దేశంతో చేసిన అంశాలు కూడా ప్రేక్షకుల వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవచ్చు. అంతమాత్రానికే ఒక ఆర్టిస్టును మానసికంగా ఇబ్బంది పెట్టేలా ట్రోల్ చేయడం మంచిది కాదు. ఈ విషయంలో నేను పూర్తిగా జాన్వీకి మద్దతు ఇస్తానని చెప్పారు.

# రామాయణంలో భాగం కావడం అదృష్టం: కాజల్



సినీప్రియులందరి దృష్టి ప్రస్తుతం 'రామాయణ' మీదే ఉంది. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతోన్న ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్.. రాముడి పాత్రలో, సీతగా సాయి పల్లవి నటిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. విలక్షణ నటుడు యశ్.. రావణుడిగా కనిపించనున్నారు. ఆయన సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. తాజాగా ఆమె ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. ఓ అవార్డు వేడుకకు హాజరైన కాజల్ ఈ సినిమా గురించి మాట్లాడారు. తన కెరీర్లోనే ఇలాంటి బిగ్ ప్రాజెక్ట్ చేయడం మొదటిసారి అని అన్నారు. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. భారీ స్థాయిలో 'రామాయణ' రానుంది. గతంతో నితేశ్ తివారీఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. 5వేల సంవత్సరాలకు పైగా కోట్లాది హృదయాలను పాలిస్తున్న ఈ ఇతిహాసాన్ని తెర పైకి తీసుకురావడానికి దశాబ్దం నుంచి అన్వేషణ ప్రారంభించాం. మా చిత్రబృందం ఈ చిత్రం కోసం విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తూనే ఉంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగాన్ని విడుదల చేయబోతున్నాం' అని అన్నారు. ఈ ఏడాది దీపావళికి మొదటి భాగం విడుదల కానుంది.